

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

# మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్

- రైతు బంధు సాయం ఇవ్వకుండా ఈసీకి ఫిర్యాదు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 27 : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మభ్య పెడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నిలకడలేని మనిషి అని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతులకు పెట్టుబడి అందించే సిద్ధమవ్వగా అది జరుగకుండా కాంగ్రెస్ నాయకులు ఈసీకి ఫిర్యాదు చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, గునిగంటి మల్లేశంగౌడ్, నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మునుకుంట్ల బాలచంద్రంగౌడ్, కొయ్యడ శీను, కలుకూరి శ్రీకాంత్, రాజ మల్లేశ్, మట్ట సుదర్శన్, అశోక్, శివ పాల్గొన్నారు.

# నేటితో ప్రచారానికి తెర

- ఉమ్మడి జిల్లా అంతటా హోరెత్తిన ప్రచారం
- 12 చోట్ల బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రచారం
- పలు చోట్ల కేటీఆర్, హరీశ్‌రావు రోడ్‌షోలు
- మరోసారి బీఆర్ఎస్‌దే ఆధిపత్యమని సర్వత్రా చర్చ

నల్లగొండ ప్రతినిధి, నవంబర్27(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుంది. గత నెల 9న ఎన్నికల షెడ్యూల్, ఈ నెల 3న నోటిఫికేషన్ వెలువడింది. 30న పోలింగ్ జరుగనుంది. అయితే ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీఆర్ఎస్ కదన రంగానికి సిద్ధమైంది. ఆగస్టు 21న బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలనే గెలుపు గుర్రాలుగా భావిస్తూ తిరిగి వారినే ఎంపిక చేసింది. ప్రచారంలోనూ కాంగ్రెస్, బీజేపీల కంటే ఎంతో ముందంజలో ఉంది. ప్రతి గడపనూ టచ్ చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు. మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సైతం పలుచోట్ల రోడ్‌షోలు నిర్వహించగా భారీ ఎత్తున యువత భాగస్వామమయ్యారు.

### సీఎం కేసీఆర్ సభలతో మరింత భరోసా...

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్ని నియోజకవర్గాలను చుట్టొచ్చారు. గత నెల 16న భువనగిరిలో ప్రారంభమైన సభ 26న మునుగోడు, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరు, 31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, ఈ నెల 14న, నాగార్జునసాగర్, 20న నకిరేకల్, నల్లగొండ, 21న సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ ప్రసంగించారు. ఆయా నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ రైతు వ్యతిరేక కాంగ్రెస్ విధానాలను ఎండగట్టారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయని స్పష్టం చేశారు. ఇక

### విపక్ష అగ్రనేతలు సైతం...

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీల అగ్రనేతలు సైతం జిల్లాకు తరలివచ్చారు. నల్లగొండలో జరిగిన కాంగ్రెస్ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరయ్యారు. బీజేపీ నుంచి అమిత్‌షా నల్లగొండ, సూర్యాపేట సభల్లో పాల్గొన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ, హుజూర్‌నగర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలు ప్రచారంలో పాల్గొన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి భువనగిరి రోడ్‌షోలో పాల్గొన్నారు

### పోల్ మేనేజ్‌మెంటే కీలకం

నేటి సాయంత్రం 5గంటలతో ప్రచారం ముగియనుండడంతో ఇక అన్ని పార్టీల అభ్యర్థులు పోల్‌మేనేజ్‌మెంట్‌పైనే దృష్టి సారించనున్నాయి. ఇన్నాళ్ల ప్రచారాన్ని ఓట్ల రూపంలో మల్చుకోవడమే ఇప్పుడు కీలకంగా మారింది. నేడు, రేపు రెండు రోజుల పాటు అందరూ ఇదే పనిలో ఉండనున్నారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే వరకు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే.






రాజాపేట : బేగంపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె హర్షితారెడ్డి



మోటకొండూర్ : అమ్మనబోలులో ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె అంజనీరెడ్డి



ఆలేరు రూరల్ : కొలనుపాక డబుల్‌బెడ్రూం కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి



ఆలేరు రూరల్ : పటేల్‌గూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

# బీఆర్ఎస్ ప్రచార జోరు

యాదగిరిగుట్ట, నవంబర్ 27 : ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి వెళ్లి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే పింఛన్ పెరుగుతుందని, ప్రతి ఇంటికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ వస్తుందని వివరించారు. గొంగిడి సునీతను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు.



రాజాపేట : మల్లెగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ రాజు



ఆత్మకూరు(ఎం)లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : సిలోనుబావిలో ప్రచారం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ ధనలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు



తుర్కపల్లి : వేల్పుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి



ఆత్మకూరు(ఎం) : తిమ్మాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



తుర్కపల్లి : దత్తాయపల్లిలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీటీసీ కర్ణాకర్

# నేతన్నల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్

రాజాపేట, నవంబర్ 27 : నేతన్నల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని రఘునాథపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నేతన్నలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్, రాజు, నాయకులు పాల్గొన్నారు.



రఘునాథపురంలో నేత కార్మికుడితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్

# గుట్టలో 5లక్షలు స్వాధీనం

యాదగిరిగుట్ట, నవంబర్ 27 : ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టే పనిలో పడ్డారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎస్ఓటీ పోలీసులతో తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రతిపక్ష పార్టీకి చెందిన వెంకట్‌రెడ్డి తన వాహనంలో రూ. 5 లక్షల నగదు తీసుకెళ్తున్నట్టు గుర్తించామని ఫ్లైయింగ్ స్క్వాడ్ మణిబాబు తెలిపారు. ఇందుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోడంతో నగదును స్వాధీనం చేసుకుని డీటీఓకు తరలించినట్లు వెల్లడించారు.